టేకుమట్ల పాఠశాలలో పనులు ప్రారంభం

'నమస్తే' కథనానికి స్పందన

విరిగిన గేటును సరిచేయిస్తున్న హెచ్ఎం

టేకుమట్ల, ఆగస్టు 5 : మండలకేంద్రంలోని పాఠశాలలో విరిగిన గేటును రిపేరు చేయించేందుకు హెచ్ఎం సుధాకర్ సోమవారం వెల్డర్‌ను పిలిపించారు. 'సమస్యల వలయంలో టేకుమట్ల పాఠశాల' కథనానికి ఆయన స్పందించారు. బాలికల మూత్రశాల వైపు ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. మంగళవారం ఉదయం గేటు పని పూర్తి చేయనున్నట్లు వెల్డర్ తెలిపారు. మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల ప్రాదాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి సైతం పాఠశాలను సందర్శించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి పీఆర్ ఏఈతో మాట్లాడగా, గత సంవత్సరం టాయిలెట్‌కి, ప్రహరీకి ఉపాధి హామీ ద్వారా రూ.20 లక్షలు మంజూరు చేయగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు పూర్తికాలేదన్నారు. ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ జడ్పీటీసీ చెప్పడంతో మూత్రశాలు, తాగునీరు, వరద నీటి సమస్య, బురద సమస్య, కిటికీలు, తలుపు లేవని హెచ్ఎం తెలిపారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు

రామప్పలో పూజలు చేస్తున్న భక్తులు

గణపురం/వెంకటాపూర్, ఆగస్టు 5 : మండలంలోని రామప్ప ఆలయంలో సోమవారం శ్రావణ మాస పూజలు ప్రారంభయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ శ్రీరామ లింగేశ్వరస్వామి వారికి ఉదయం గణపతిపూజ, రుద్రాభిషేకం నిర్వహించారు. మొదటి సోమవారం సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించగా, అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. గణపురం మండలంలోని కోటగుళ్లకు భక్తు లు పెద్దఎత్తున తరలివచ్చారు. అలాగే కాళేశ్వరంలోని ముక్తీశ్వరస్వామి, గణపేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు నాగరాజు భక్తులకు ఆశీర్వచనం, ప్రసాదాలు అందజేశారు.

ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 5: లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాలను సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలోని పరిసరాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చాలా బలహీనంగా కనిపిస్తున్నారని, వారికి పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సైయ్యద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు రవి, శివ ఉన్నారు.

గోరికొత్తపల్లిలో అగ్నిప్రమాదం

రేగొండ, ఆగస్టు 5 : గోరికొత్తపల్లి మండలకేంద్రానికి చెందిన సార లక్ష్మి ఇంట్లో అగ్నిప్రమాదం జరుగగా అప్రమత్తమైన పోలీసులు మంటలు ఆర్పడంతో ప్రమాదం తప్పింది. వివరాలిలా ఉన్నాయి.. శ్రావణ సోమవారం కావడంతో లక్ష్మి ఇంట్లో దేవుడికి దీపం పెట్టి పనులకు వెళ్లింది. ఇంట్లో నుంచి పొగలు రావడంతో గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఏఎస్సై ప్రభాకర్ సిబ్బందితో వచ్చి మంటలు ఆర్పివేశారు. ఈ ఘటనలో ఇంట్లో ఫ్రిజ్జి, సామగ్రి కాలిపోయింది. ఘటనా స్థలాన్ని ఎస్సై పరిశీలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

కృష్ణకాలనీ : జవహర్‌నగర్ కాలనీలో ర్యాలీని ప్రారంభిస్తున్న భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ హరిశేర్‌రెడ్డి

గోవిందరావుపేటలో మానవహారంగా ఏర్పడ్డ అధికారులు, విద్యార్థులు

కాటారంలో..

వెంకటాపూర్: కాలేజీలో విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

ఊరూరా 'స్వచ్ఛదనం-పచ్చదనం'

- ములుగు, జయశంకర్ జిల్లాలో కార్యక్రమం
- మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సోమవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. పరిసరాల శుభ్రతపై ర్యాలీలు తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరిశుభ్రత, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 1వ వార్డు సెగ్గంపల్లిలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, జవహర్‌నగర్ కాలనీలో వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, 22వ వార్డు లక్ష్మీనగర్‌లో కౌన్సిలర్ ముంజంపెల్లి రవీందర్, 17వ వార్డు సుభాష్‌కాలనీలో కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 27వ వార్డు అధ్యక్షుడు కవ్వంపెల్లి శేఖర్, నాయకులు శంకర్, థామస్, రవి పాల్గొన్నారు. మల్హర్ మండలం తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనంపై విద్యార్థులకు పరిశుభ్రత, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాచరచన పోటీలో మొదటి బహుమతి రామిడి చాందిని, రెండో బహుమతి అర్జున్ నారాయణ, మూడో బహుమతి బండి అక్షిత గెలు పొందగా స్పెషలాఫీసర్ అవినాష్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామ్ సుందర్, తాడిచర్ల ఇన్‌చార్జి కార్యదర్శి రాజు, కళాశాల ప్రిన్సిపల్ విజయ దేవి, ప్రోగ్రాం అధికారి రవీందర్ పాల్గొన్నారు. పలిమెల మండలంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలతో ర్యాలీలు నిర్వహించారు. ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి, పీవో సునీత, ఎంపీఎం రవికుమార్, పంచాయతీ కార్యదర్శి సల్మాన్ పాల్గొన్నారు. కాటారం మండలకేంద్రంలో ప్రత్యేకాధికారి సంజీవరావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబుల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఆయా శాఖల సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ప్రజాప్రతినిధులు నాయిని శ్రీనివాస్ పాల్గొన్నారు. ములు గు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని మైనార్టీ కళాశాలలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ పాల్గొని మొక్కలను విద్యార్థులతో నాటించారు. అనంతరం శ్రమదానం చేశారు. స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రాజు, ఎంపీవో శ్రీనివాస్, డీటీ సత్యనారాయణ, ఎస్సై సతీశ్ పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలకేంద్రంలోని మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ హాజరై ర్యాలీ తీశారు. అనంతరం జీపీల్లో మొక్కలు నాటారు. ఏపీవో భవాని, జీపీ కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు. వాజేడు మండలకేంద్రంలో పంచాయతీ అధికారులు, సిబ్బంది, సెర్ప్ అధికారులతో కలిసి ర్యాలీ తీశారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండలప్రత్యేక అధికారి సర్దార్‌సింగ్, ఏపీఎం లక్ష్మిదుర్గ, కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో ఎంపీడీవో జవహర్ రెడ్డి తహసీల్దార్ సృజన్‌కుమార్ వనమహోత్సవం లో భాగంగా

పరిశుభ్రతకు కట్టుబడి ఉండాలి

- 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో మొక్కలు నాటిన మంత్రి
- తునికాకు కూలీలు, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- ఎడ్లబర్లపల్లిలో కంటైనర్ ఆస్పత్రి ప్రారంభం
- హాజరైన కలెక్టర్ దివాకర, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం

ములుగురూరల్ : అబ్బాపురంలో అధికారులతో కలిసి మొక్క నాటుతున్న మంత్రి సీతక్క

ములుగురూరల్/ గోవిందరావుపేట/ ఏటూరునాగారం/ వాజేడు/ మంగపేట, ఆగస్టు 5 : పరిసరాల శుభ్రత కోసం రోజువారీ దినచర్యలో భాగంగా కొంత సమయం కేటాయించాలని మంత్రి సీతక్క ప్రజలకు సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆమె ములుగు మండలం అబ్బాపురం, గోవిందరావుపేట మండలం పస్రా ఫారెస్టు కార్యాలయం, ఏటూరునాగారం మండలకేంద్రంలోని నర్సరీ, మంగపేట మండలం కమలాపురంలో కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీ, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్‌తో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. కలెక్టరేట్‌లో 37 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.37 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. గోవిందరావుపేటలో తాడ్వాయి, మంగపేట, గోవిందరావుపేట మండలాల్లోని 141 గ్రామాలకు చెందిన తునికాకు సేకరణ లబ్ధిదారులకు బోనస్ రూ.1.55 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లోని 31 గ్రామాలకు చెందిన తునికాకు కూలీలకు రూ. 90.25లక్షల విలువ చేసే చెక్కులు, 15 మందికి, మంగపేట మండలంలో కల్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులు ఇచ్చారు. కమలాపురం, అబ్బాపురం పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశా రు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను సన్మానించారు. రాజుపేటలో రూ16 లక్షలతో నిర్మించిన పల్లెదవాఖానను ప్రారంభించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో మం త్రి మాట్లాడారు. అబ్బాపురం, శ్రీరాములపల్లి, కుమ్మరిపల్లి, బాణాలపల్లి వ్యవసాయానికి పెతతట్టింది పేరని, రైతులు పురుగుమందులను ఎక్కువగా వాడకుండా స్వచ్ఛమైన పంటలను, కూరగాయాలు పండించాలని కోరారు. జిల్లాలోని ప్రతి గ్రామం స్వచ్ఛదనం-పచ్చదనంతో వెల్లివిరియాలంటే ప్రజల సహకారం అవసరమన్నారు. 9వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో గ్రామాల్లో పండ్ల మొక్క లు అందజేయనున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధు ల భారీన పడకుండా ఉండాలంటే పరిసరాల శుభ్రత ఒక్కటే పరిష్కార మార్గమని మంత్రి చె ప్పారు. తునికాకు బోనస్ డబ్బులు విడుదల కాకుండా ఎంతో కాలంగా పెండింగ్ లో ఉంద ని, ఈ ఏడాది బోనస్ విడుదైనట్లు తె లిపారు. షాపల్లి, ఏటూరునాగారం గ్రామాల ప్రజలు బోనస్ కోసం తమకు ఫిర్యాదు చేశారని, ఇ ప్పుడు అందరు చెక్ చేసుకుని రాకుంటే తెల పాలని సూచించారు. అధికారులు విధులు సక్రమంగా నిర్వర్తించి మానవత్వంతో పనిచేస్తే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టిసారించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. వాజేడు మండలం ఎడ్జర్లపల్లిలో ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. జిల్లాలో మొదటిది పోచాపూర్‌లో ఏర్పాటు చేశామని, ఎడ్జర్లపల్లిలో ఇది రెండోది అన్నారు. అత్యవసర చికిత్స కోసం నాలుగు బెడ్స్, మందులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఏటూర్‌నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎంహెచ్‌వో అలెం అప్పయ్య, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, మండలాలల ప్రత్యేకాధికారులు సర్దార్‌సింగ్, రాంపతి, రవి తహసీల్దార్లు జగదీశ్వర్, సృజన్‌కుమార్, ఎంపీడీవోలు రాజ్యలక్ష్మి, జవహర్‌రెడ్డి, శ్రీకాంత్, రేంజ్ ఆఫీసర్ మాధవినీతల్, ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్, నాయకులు ప్రవీణ్, రాజేందర్ గౌడ్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

గణపురం, ఆగస్టు 5 : పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జీపీ కార్యాలయ ఆవరణలో ఆయన మొక్కలు నాటి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మరుగుదొడ్డి నిర్మాణానికి, గ్రామ పంచాయతి ఆవరణలో సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుంచి శుక్రవారం వరకు అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటిలో ఆరు మొక్కలు నాటాలన్నారు. ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలని అధికారులకు సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమష్టిగా పనిచేస్తేనే కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో నరేశ్, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, ఎస్‌బీఎం కో ఆర్డినేటర్ వెంకటేష్, మెడికల్ ఆఫీసర్ అనూష, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఉమ్మళ్ల విజేందర్, టీపీ శ్రావణ్, హెచ్ఎం దేసు సతీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులివ్వాలి: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 5 : పరిశ్రమల ఏర్పాటు కోసం చేసుకున్న దరఖాస్తులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పడానికి చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వివిధ శాఖల నుంచి త్వరగా అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గత సమావేశం నుంచి నేటి వరకు జిల్లాలో 46 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు కోరుతూ దరఖాస్తులు చేసుకోగా 42 పరిశ్రమలకు అనుమతులు లభించాయన్నారు. మిగిలిన 4 పరిశ్రమల అనుమతులు వివిధ దశలో పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు వెంటనే వాటిని సమీక్షించి అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. టీ ఫ్రైడ్ పథకం కింద ముగ్గురు దరఖాస్తుదారులకు రూ.11 లక్షల సబ్సిడీ మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూ సేకరణ పూర్తి చేయండి

తాడిచర్ల నుంచి కొంపెల్లి వరకు కేటీపీపీ బొగ్గు రవాణా కోసం కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియపై రెవెన్యూ, కేటీపీపీ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు 37 ఎకరాలు భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 17 ఎకరాల భూ సేకరణ పూర్తయిందని తెలిపారు. మిగిలిన 18 ఎకరాల సేకరణ త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి, టీజీఐఐసీ మేనేజర్ ప్రకాశ్, కర్మాగారాల శాఖ మేనేజర్ వెంకటరమణ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, కేటీపీపీ సీఈ సిద్ధ య్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన వాహనాలు ఉపయోగిస్తే చర్యలు

గణపురం, ఆగస్టు 5 : కాలం చెల్లిన వాహనాలను ఉపయోగిస్తే చర్యలు తప్పవని జిల్లా రవాణా శాఖ అధికారి సందాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహన యజమానులం దరూ వాహనాల రిజిస్ట్రేషన్ సత్వరమే చేసుకోవాలన్నారు. జిల్లాలో 2079 వాహనాల యజమానులు వారి వాహనాల రిజిస్ట్రేషన్ గడువు ముగిసినా రోడ్లపై తిప్పుతున్నారన్నారు. రిజిస్ట్రేషన్ రెన్యువల్ రుసుము విషయంలో రూ. 30 లక్షలు ప్రభుత్వ ఖజానాకు రాబడి రావాల్సి ఉందన్నారు. జిల్లాలోని నాన్ ట్రాన్స్‌పోర్టు వాహన యజమానులు సత్వరమే రెన్యువల్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి

మొక్కలు నాటాలి

కృష్ణకాలనీ, ఆగస్టు 5 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు అన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో అధికారులు, కౌన్సిల్ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలోని వార్డులన్నీ శుభ్రం చేయాలని, డ్రైనేజీల్లో ఉన్న మట్టిని తొలగించాలని సూచించారు. పట్టణంలో కోతులు, కుక్కలు, పందులు బెడద ఉన్నందున వాటిని పట్టడానికి చర్యలు తీసుకొవాలని అధికారులను ఆదేశించారు. వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, కమిషనర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకం

ఏటూరునాగారం, ఆగస్టు 5 : మండలం కేంద్రానికి చెందిన వసంత విశాల్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ అబ్బు సోమవారం తెలిపారు. కరీంనగర్‌లో ఈ నెల 4న కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన విశాల్ పాల్గొని తొమ్మిది రౌండ్లల్లో తొమ్మిది మందితో తల పడి గ్రాండ్ చాంపియన్‌గా నిలిచారు. దీంతో నిర్వాహకులు బంగారు పతకం, నగదును అందజేశారు. వచ్చే నెల రాజస్థాన్‌లో నిర్వహించే అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారని అబ్బు తెలిపారు.

గుమ్మళ్లపల్లి అడవిలో కుళ్లిన మృతదేహం

కాటారం, ఆగస్టు 5 : మండలంలోని గుమ్మళ్లపల్లి అడవుల్లో సోమవారం కుళ్లిన స్థితిలో మృతదేహం లభ్యమవగా, అదే గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి పోటు సమ్మిరెడ్డిగా గుర్తించారు. ఎస్సై అభినవ్ కథనం ప్రకారం.. సమ్మిరెడ్డి గత కొన్ని నెలలుగా మతిస్థిమితం సరిగా లేక ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గత నెల 23న గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్తానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబసభ్యులు చాలా చోట్ల వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఆదృశ్యం కేసు నమోదైంది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన గేదెలు కనిపించడం లేదని అడవిలో వెతుకుతుండగా కుళ్లిన స్థితిలో మృతదేహం కనిపించగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. సోమవారం పోలీసులు, గుమ్మళ్లపల్లి గ్రామస్తులు, సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అడవిలోకి వెళ్లి చూడగా సమ్మిరెడ్డిగా గుర్తించినట్లు చెప్పారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధుడు..

మండలకేంద్రం శివారు ఎర్రగుంటపల్లికి చెందిన మొగిలి గట్టయ్య (75) సోమవారం అట్టె చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. ఎస్సై అభినవ్ కథనం ప్రకారం.. గట్టయ్య మధ్యాహ్నం భోజనం తర్వాత ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాలేదు. గ్రామస్తులు కొందరు పొలాలకు వెళ్తూ అట్టె చెరువు వైపు వెళ్లగా చెరువు కట్ట సమీపంలో మట్టి కోసం జేసీబీతో తీసిన కందకంలోని నీటిలో గట్టయ్య మృతదేహం కనిపించింది. వారు పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గట్టయ్య ప్రమాదవశాత్తు కాలుజారి గుంతలో పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుమారుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ములుగురూరల్, ఆగస్టు 5 : మండలంలోని మల్లంపల్లి అద్దె భవనంలో కొనసాగుతున్న ఏటూరునాగారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు, కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జూవలిన్ త్రో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం ప్రిన్సిపాల్ అంకయ్య, వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవ్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎండీ రహీం, ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, రవీందర్ విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 4న జాకారంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఇంటర్మీడియట్‌కు చెందిన శ్రీకాంత్, 10వ తరగతికి చెందిన రాకేశ్, 9వ తరగతికి చెందిన రంజిత్ ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థులు 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు.

మాజీ ఎంపీటీసీకి సన్మానం

ములుగురూరల్, ఆగస్టు 5 : మండలంలోని మదనపల్లిలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' నిర్వహించారు. అనంతరం ములుగు జిల్లా ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ పొరిక విజయ్‌రామ్‌నాయక్‌ను జీపీ కార్యదర్శి, సిబ్బంది, అంగన్‌వాడీలు, గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి చందూలాల్ ఆశీస్సులతో బీఆర్ఎస్ జగ్గన్నపేట ఎంపీటీసీగా తనను గెలిపించి ఇన్నాళ్లు పదవిలో ఉండి సేవలు అందించేందుకు కృషి చేసిన మదనపల్లి, చిన్నగుంటూరుపల్లి, సారంగపల్లి, పులిగుండం, అన్నంపల్లి గ్రామాల ప్రజలకు, బీఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీకార్యదర్శి చల్లూరి నర్సయ్య, పాఠశాల హెచ్ఎం జక్కుల వెంకటస్వామి, అంగన్‌వాడీ టీచర్లు లత, జ్యోతి, విజయ, పీడీఎంవో దీప్తి, ఏఎన్ఎం కల్పన, అరుణ, పునిత, వెలటర్నరీ వేణు, సీసీ లక్ష్మీ, వీవో కవిత, జీపీ సిబ్బంది శేఖర్, సంపత్, భిక్షపతి, శారద, ఉన్నారు.

పేద కుటుంబానికి చేయూత

ములుగురూరల్, ఆగస్టు 5 : జంగాలపల్లి గ్రామానికి చెందిన పెండెల రవి పేదరికంతో ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబ పరిస్థితులను ' నమస్తే తెలంగాణ'లో సోమవారం 'పేదరికం.. కాటికి తీసుకెళ్లలేని ధైన్యం' కథనం ప్రచురించగా దాతలు స్పందించారు. మృతుడి చిన్న కుమారుడు అఖిల్ స్థానిక పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతుండగా ఉపాధ్యాయుడు వీరభద్రయ్య విద్యార్థి కుటుంబ పరిస్థితులను హనుమకొండలోని గోపాల్‌పూర్‌కు చెందిన ఎస్ఎం ఆర్ ఫౌండేషన్ వారికి వివరించారు. స్పందించిన వారు రూ.10వేల చెక్కు పంపించగా ఉపాధ్యాయుడు విద్యార్థికి అందజేశారు. అలాగే సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తస్లీమ్‌మహ్మద్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. దీంతో పాటు మృతుడి బంధువు సోషల్ మీడియాలో 'నమస్తే' కథనాన్ని పోస్టు చేయగా ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఫోన్‌పే ద్వారా రూ.5వేలు అందజేశారు. ప్రభుత్వంతో పాటు రాజకీయ నాయకులు, దాతలు అండగా నిలవాలని గ్రామస్తులు క